నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
ఆదివారం | 14 జులై 2024 | www.navatelangana.com

ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ



నవతెలంగాణ-నిజాంపేట్ : మండల పరిధిలోని నగరం గ్రామంలో శనివారం ఉపాధి హామీ పథకంపై అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు పనులు చేశారు. ఈ పనులకు రూ.12 లక్షల, 85,000లు ఖర్చు కాగా వీటికి సంబంధించిన రికార్డులను తీసుకొని నగరం గ్రామంలో గత మూడు రోజులుగా పనిచేసిన కూలీ కుటుంబాలను కలుస్తూ పనిచేసిన పనులు పరిశీలించి గ్రామసభ నిర్వహించారు. తనిఖీలు గుర్తించిన అంశాలను గ్రామ సభలో చదివి వినిపించారు, ఈనెల 18న మండల కేంద్రంలో ప్రజావేదిక కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ ఎస్ఆర్‌పీ రమేష్, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు యాదగిరి, సంజీవ్, తాజా మాజీ సర్పంచ్ గేమ్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన అంబాల మహేష్ గౌడ్



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన జితేందర్‌ను బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్ శనివారం డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన డీజీపీ గా భాద్యతలు స్వీకరించిన జితేందర్ తనదైన శైలిలో శాంతి, భద్రతలను నెలకొల్పాలని మహేష్ గౌడ్ ఆకాంక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషిస్తుందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు..



అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ అసిస్టెంట్ సెషన్ కోర్టులు ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ అసిస్టెంట్ సెషన్ కోర్టులను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి, సంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి టి.మాధవి దేవి, హైకోర్టు న్యాయ మూర్తి అనిల్‌కుమార్ జూకంటి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి శనివారం ప్రారంభించారు. అంతకుముందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి టి.మాధవి దేవి, హైకోర్టు న్యాయమూర్తి. అనిల్ కుమార్ జూకంటిలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి రూపేష్, వివిధ కోర్టుల న్యాయమూర్తులు, జిల్లా సంక్షేమాధి కారిణి లలిత కుమారి, సంగారెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, విష్ణు వర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీకొని నలుగురికి గాయాలు



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రమాదవశాత్తు రెండు కార్లు ఎదురెదురుగా రావడంతో ఢీకొని నలుగురికి గాయాలు అయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని పోచమ్మ రాల్ శివారులోని ప్రమాదం చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన ఇద్దరికీ గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు హవేలీ ఘనపూర్ ఏఎస్ఐ రాజు తెలిపారు. తీవ్ర గాయాలైన శశికాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు.

ప్రజల సేవ కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం

ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా కలవవచ్చు
అక్రమాలకు పాల్పడే వారు మానుకోవాలి



నవతెలంగాణ-మెదక్

తాను ప్రజల సేవ కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చని నూతనంగా బాధ్యతలు చేపట్టిన. జిల్లా ఎస్.పిఉదయ్‌కుమార్ స్పష్టం చేశారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతన ఎస్.పి గా వచ్చిన డి.ఉదయ్ కుమార్ రెడ్డి ని జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్ పుష్ప గుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు అనంతరం గౌరవ వందనం స్వీకరించి జిల్లా ఎస్.పి గా ఉదయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. 2016 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఇంతకు ముందు హైదరబాద్ సిటి సౌత్ వెస్ట్ జోన్ ఎస్.పిగా పని చేసి ప్రస్తుతం మెదక్ జిల్లా ఎస్పిగా పదవీ భాద్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తాను ప్రజల సేవ కోసం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చునన్నారు. అలాగే జిల్లాలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే మానుకోవాలని లేదంటే అట్టి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు ఉంటాయని ప్రజా శాంతికి ఎవరైనా భంగం కలిగించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను సందర్శిస్తానని, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. నేరాలు కట్టడి చేసేందుకు నిఘాను పటిష్టపరుస్తామన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల పై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, వారి కోసం షీ టీమ్ ద్వారా మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్, గస్తీ ముమ్మరం చేస్తామన్నారు. విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు. సంఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. రౌండ్ ది క్లాక్ పోలీసింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని అన్నారు. తరచుగా నేరాలు చేసే వారు తమ పద్ధతి మానుకుని సమాజంలో మంచిగా బతకాలన్నారు. అలాగే ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల అభ్యర్థనలు/ ఫిర్యాదులు/ సమాచారం/ సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. తగు సేవలు అందించడంలో పోలీసులు ముందుండాలని, ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థ పై నమ్మకం విశ్వాసం కలిగేలా విదులు నిర్వహించాలని బాధితులతో మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. జిల్లాకు వచ్చిన నూతన ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డిని మెదక్ సబ్ డివిజన్ డిఎస్పి డా.శ్రీ.రాజేష్, తూప్రాన్ సబ్ డివిజన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సైబర్ సెల్ డిఎస్పి ఎస్ఆర్.సుభాష్ చంద్ర భోస్, ఏ.ఆర్ డిఎస్పి ఎస్ఆర్.రంగ నాయక్, సిఐలు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు ఏ.ఆర్ఎస్.ఐ లు డి.పి.ఓ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



కాంగ్రెస్ గూటికి గూడెం

- పొద్దున కొడుకు స్టేటస్‌లో కాంగ్రెసోళ్లతో దిగిన పాత పోటో
- సాయంత్రం తండ్రి సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి బాట
- కేసుల నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్‌లో చేరిక
- కేసీఆర్ సొంత ఇలాకలోనూ చేజారుతున్న ఎమ్మెల్యేలు
- హరీశ్‌రావు సన్నిహితుడైన మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు రోజుకొకరు హస్తం గూటికి చేరిపోతున్నారు. ఇప్పటికే 9 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోగా తాజాగా మరో ఎమ్మెల్యే ఆ వరుసలో చేరారు. మాజీ సీఎం కేసీఆర్ సొంత ఇలాకైన ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ పార్టీ ఎమ్మెల్యేలు చేజారిపోవడం మొదలైంది. ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్‌రావు సన్నిహితుడుగా ఉన్న పటాన్‌చెరు హ్యాట్రిక్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సైతం కాంగ్రెస్‌లో చేరిపోయారు. శనివారం సాయంత్రం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన గూడెం మహిపాల్‌రెడ్డి ఆయన్ను వెంటబెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. సీఎంతో ప్రత్యేకంగా చర్చలు జరిపిన తర్వాత పార్టీలో చేరుతున్నట్లు చెప్పకనే చెప్పారు.

కొడుకు స్టేటస్‌లో తండ్రి పాత పోటో

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కొడుకు విక్రం శనివారం పొద్దున తన స్టేటస్‌లో తండ్రి కాంగ్రెస్ నాయకులతో దిగిన పాత పోటోను షేర్ చేశారు. 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, విద్యా శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పటాన్‌చెరులో వివిద కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా వారితో మహిపాల్‌రెడ్డి దిగిన పోటోలను తన స్టేటస్‌లో పెట్టుకున్నారు. దీంతో తండ్రి మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పకనే చెప్పారు. సాయంత్రం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. మంత్రితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. చాలా సేపు సీఎంతో చర్చలు జరిపారు.

కాంగ్రెస్‌లోకి గూడెం మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు నుంచి మూడు పర్యాయాలు గులాబీ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెల్చిన గూడెం మహిపాల్‌రెడ్డి ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి చేరారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు అత్యంత సన్నిహితుడుగా ఉన్న మహిపాల్‌రెడ్డి ఇటీవల అక్రమ మైనింగ్ కేసులో ఇరుక్కున్నారు. రియల్ ఎస్టేట్ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడమే కాకుండా ఏకంగా సోదరుడు మధుసూధన్‌రెడ్డి జైలు పాలయ్యారు. కేసు మరింత ముందుకు సాగే క్రమంలోనే కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఎంటరైంది. ఒకే రోజున వరుసగా ఎనిమిది చోట్ల దాడులు జరిపి రియల్ ఎస్టేట్, మైనింగ్‌కు సంబంధించిన కీలక పత్రాలు, హార్డ్‌డిస్కులను స్వాధీనం చేసుకున్నారు. దీంతో కలవర చెందిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఢిల్లీ బాటపట్టారు. నాలుగైదు రోజులు ఢిల్లీలోనే మకాం వేసిన మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరిపారు. ఆ సమయంలోనే పార్లమెంట్ సమావేశాలు షురూ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి, ముఖ్యమైన మంత్రులు సైతం ఢిల్లీకి వెళ్లారు. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులతో చర్చలు జరిపిన మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు లైన్ క్లియర్ చేసుకున్నారు.

కేసుల నుంచి బయటపడేందుకే పార్టీ మార్పు

పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, తన సోదరుడు మధుసూధన్‌రెడ్డి అక్రమ మైనింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. వాటిపై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆగమేఘాల మీద విచారణ జరిపారు. సంగారెడ్డి ఆర్డీఓగా పనిచేసిన రవిందర్‌రెడ్డి మైనింగ్ తవ్వకాలపై విచారణ చేసి నివేదిక ఇచ్చారు. అనుమతికి మించి మైనింగ్ చేసినట్లు నిర్ధారణ కావడంతో రూ.340 కోట్ల మేరకు జరిమానా విధించారు. దీంతో ఆ కేసులు ఎ-1గా పేర్కొనబడిన మధుసూధన్‌రెడ్డి అరెస్టు కావడమే కాకుండా జైలు పాలయ్యారు. ఆ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ కేసులో మరింత లోతుగా విచారణ జరిపితే ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కూడా జైల్‌కు వెళ్తారనే చర్చ జరిగింది. దీంతో మహిపాల్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం కనీసం ప్రచారం కూడా చేయలేదు. పైగా కాంగ్రెస్ అభ్యర్థికి సహాకరించినట్లు ప్రచారం సాగింది. ఇదే దశలో బీజేపీ దృష్టి సారించింది. ఎమ్మెల్యేపై వత్తిడి పెంచేందుకు ఈడీని రంగంలోకి దించి దాడులు చేయించింది. ఇటు రాష్ట్రం అటు కేంద్రం రెండు దర్యాప్తు సంస్థల నుంచి వత్తిడి పెరగడంతో బీఆర్ఎస్ నుంచి పిరాయించడం అనివార్యమైంది. దీంతో ఢిల్లీ బాటపట్టిన మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రచారం సాగింది. దీంతో బీజేపీ నేతలు సైతం రంగంలోకి దిగారు. బీబీపాటిల్ మహిపాల్‌రెడ్డిని కలిసి చర్చలు జరిపారు. అయితే బీజేపీలో చేరాలంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని పార్టీ షరత్ పెట్టింది. రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లితే ఉప ఎన్నికల్లో మహిపాల్‌రెడ్డి గెల్వడం సాధ్యపడదని గ్రహించే కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు చెబుతున్నారు. కాంగ్రెస్‌లో చేరడం ద్వారా కేసు నుంచి బయటపడడమే కాకుండా అరెస్టు కాకుండా ఉండడం ఉండొచ్చు. పైగా అధికార పార్టీలో చేరడం ద్వారా కేసులు విచారణ నుంచి రిలీఫ్ లభించే అవకాశముంది.

కేసీఆర్ ఇలాకలో పిరాయింపు షూరూ

బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఇలాక అయిన ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎమ్మెల్యేలు పార్టీ పిరాయించడం మొదలైంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. మైనింగ్ కేసులో తమ్ముడు జైలుకు వెళ్లడం ఆ తర్వాత ఈడీ దాడులు చేయడం జరిగిపోయింది. ఈడీ దాడుల్ని ఖండిస్తూ మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి ఇంటికి వచ్చి అండగా నిలిచారు. ఈడీ దాడుల్లో ఏమీ లభించలేదని, బీజేపీ రాజకీయ కక్షతోనే ఈడీని పంపిదంటూ విమర్శలు చేశారు. అయినా హరీశ్‌రావుకు సన్నిహితుడైన మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మహిపాల్‌రెడ్డితోనే పిరాయింపులు ఆగుతాయా లేక ఇతర ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతారెడ్డి, మాణిక్యరావు, చింత ప్రభాకర్‌లో కూడా కొందరు కాంగ్రెస్ వైపు వెళ్తారా అనేది చూడాలి. మిగతా ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు హరీశ్‌రావు, కేసీఆర్ ఇటీవల ఎర్రవెల్లి ఫాం హౌస్ వేదికగా చేసిన ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో కాలమే నిర్ణయించాలి.

మెరుగైన వేతన ఒప్పందానికి సీఐటీయూనే గెలిపించండి

పిరామిల్ పార్మా కార్మికులకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు పిలుపు

నవతెలంగాణ-జహీరాబాద్, కోహిర్

మెరుగైన వేతన ఒప్పందం కోసం సీఐటీయూనే గెలిపించాలని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామ పరిధిలో గల పిరామిల్ పరిశ్రమలో శనివారం జరిగిన గేట్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పిరామిల్‌లో జరిగే కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. హైదరాబాద్ చుట్టూ ఎక్కడ జరగని అగ్రిమెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. అగ్రిమెంట్ డేట్ టు డేట్ చేస్తామని, ప్రొడక్షన్ లాభాలపై గిఫ్ట్ ఇప్పిస్తాం, మంచి రిటైర్‌మెంట్ బెనిఫిట్ ఇప్పిస్తామన్నారు. ఎంప్లాయిస్ పిల్లలకూ ఉద్యోగాల కోసం కృషి చేస్తామని, రిటైర్‌మెంట్ వయస్సు పెంచేందుకు కృషి చేసామన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోనే మెరుగైన వేతన ఒప్పందం చేసిన ఘనత సీఐటీయూకే ఉందని.. ఆ





ఘనతను పిరామిల్ మళ్ళీ తిరగరాస్తామన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న అనేక పరిశ్రమల్లో సీఐటీయూ చేసిన కార్యక్రమాలు కార్మికులకు తెలుసని.. గతంలో పిరామిల్‌లో కూడా కార్మికులకు ఎన్నో సౌకర్యాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. మహేంద్ర అండ్ మహేంద్ర పరిశ్రమలో కార్మికులు ఐక్యంగా ఉండి తరచుగా సీఐటీయూను గెలిపించడంతో అక్కడ కార్మికుల సమస్యలను ఏ స్థాయిలో పరిష్కరించామో అందరికీ తెలుసన్నారు. కాబట్టి సమస్యల సాధనకు, మెరుగైన వేతన ఒప్పందం కోసం సీఐటీయూను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా అధ్యక్షుడు మల్లేశం, జిల్లా కార్యదర్శి సాయిలు, వ్య.కా.స జిల్లా అధ్యక్షుడు రాంచందర్, సీఐటీయూ జహీరాబాద్ క్లస్టర్ కన్వీ నర్ మహిపాల్, వివిధ పరిశ్రమల సీఐటీయూ నాయకులు రాజిరెడ్డి, పాండురంగ రెడ్డి, గణేష్, వంశీ, సందీప్ రెడ్డి, నరసింలు, నారాయణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ రోడ్డుకు తమ భూములు ఇవ్వం

- ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేసిన రైతులు
- త్రిబుల్ ఆర్ సర్వేను అడ్డుకున్న భూ నిర్వాసితులు





నవతెలంగాణ-నర్సాపూర్

త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి ఎట్టి పరిస్థిల్లో తమ భూములు ఇచ్చే లేదని డిమాండ్ చేస్తూ శనివారం త్రిబుల్ ఆర్‌లో భూములు పోతున్న రెడ్డిపల్లి, చిన్న చింతకుంట గ్రామాలకు చెందిన రైతులు నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి స్టేజి వద్ద మెదక్, నర్సాపూర్ ప్రధాన రహదారిపై రాస్తారోక్ చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇప్పటికే తమ భూములు కాలేశ్వరం ప్రాజెక్టు కాల్వ నిర్మాణంలో పోయాయన్నారు. తమ కుటుంబాలను పోషించే భూములు ప్రాజెక్టు కాలువ నిర్మాణాల్లో త్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణంలో పోతే తము బ్రతికేదెలానని ఆవేదన వ్యక్తం చేశారు. పాత సర్వే ప్రకారమే త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని పాత సర్వేను వదిలిపెట్టి కొత్తగా రైతుల భూముల నుంచి చెరువుకుంటల మధ్యలో నుంచి చేపడుతున్న త్రిబుల్ ఆర్ సర్వేను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోబోమన రైతులు అన్నారు. కాలేశ్వరం, చతిస్గడ్ విద్యుత్ స్తంభాలు కొండపోచమ్మ కాల్వతో పాటు రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాలు జరగడంతో గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయం చేసుకునే భూములను కోల్పోతున్నామని మాకు వ్యవసాయం చేసుకోవడానికి గుంట భూమి కూడా మిగలకుండా ప్రాజెక్టులకే తమ భూములు ప్రాజెక్టులకే పరిమితమవుతున్నాయని తమ బతికేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి ఎస్సై పుష్పరాజ్‌లు, ధర్నా చేస్తున్న రైతుల వద్దకు చేరుకొని వారికి నచ్చజెప్పి ప్రయత్నం చేసినప్పటికీ రైతులు వినకపోవడంతో సర్వేకొచ్చిన అధికారులు వెని తిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

6 క్వింటాళ్ల నాసిరకం అల్లం, వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం

పరిశ్రమ సీజ్..

వివరాలు వెల్లడించిన సంగారెడ్డి రూరల్ సీఐ

నవతెలంగాణ-కంది

ఓ అల్లం, వెల్లుల్లి పరిశ్రమ నుంచి సేకరించిన శాంపుల్స్ ల్యాబ్‌లో పరిశీలించగా నాసిరకం అని తేలడంతో.. ఆరు క్వింటాళ్ల నాసిరకం అల్ల, వెల్లుల్లి పేస్ట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరిశ్రమను కూడా సీజ్ చేశారు. ఈ ఘటన కంది మండలంలోని జుల్కల్ గ్రామంలో జరిగింది. ఇందుకు సంబంధించి సంగారెడ్డిరూరల్ సీఐ అశోక్ కుమార్ విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈనెల 4న జుల్కల్ గ్రామంలోని ఇంటి నెంబర్ 2-52/1 ఆవరణలో 'తహ ఫుడ్స్' పేరుతో అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను తయార చేసే పరిశ్రమను సందర్శించారు. అక్కడి నుంచి కొన్ని శాంపిల్స్ తీసుకుని హైదరాబాద్‌లో గల ల్యాబ్ పంపిం చగా.. అవి నాసిరకంగా ఉన్నట్టు తేలింది. దాంతో సదరు ఫుడ్ సేఫ్టీ అధికారి ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పరిశ్రమపై దాడి చేసి నాసిరకం అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. అంతేకాకుండా పరిశ్రమను సీజ్ చేసినట్టు చెప్పారు. పరిశ్రమ యజమాని వసీంను అదుపులోకి తీసుకున్నామని.. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు చెప్పారు.



జిల్లా కోర్టు జీపీఏ వైద్యనాథ్ పాటిల్‌కు ఎంపీ శుభాకాంక్షలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్‌లోని సురేష్ సెట్కార్ స్వగృహంలో జిల్లా కోర్టు (జీపీఏ) అడ్వకేట్‌గా బాధ్యతలు చేపట్టిన వైద్యనాథ్ పాటిల్‌కు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యనాథ్ పాటిల్.. ఎంపీని శాలువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, న్యాయవాది బస్వారాజ్ పటేల్, చంద్రకాంత్ పటేల్, నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, సిర్గాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీష్ పటేల్,మాజీ సర్పంచ్ బోరంచ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ సంగారెడ్డి 2
ఆదివారం | 14 జులై 2024 | www.navatelangana.com

ఆర్మీ ఉద్యోగి సేవలు మరువలేనివి



నవతెలంగాణ-న్యాల్‌కల్

భారత సైన్యంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి చేసిన సేవలు మరువలేనివి అని ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. మెటల్‌కుంట గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిరుపతిరెడ్డి సోదరుడు ఏర్పాటు చేసిన ఆర్మీ ఉద్యోగి చిరంజీవి రెడ్డి సరిత ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ పాల్గొన్నారు. జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి చిరంజీవి రెడ్డి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి , తిరుపతి రెడ్డి, బలరాం రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

నేడు ఎంపీ సురేష్ షెట్కార్‌కు సన్మానం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌ను లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో నేడు సన్మానించనున్నట్టు లింగాయత్ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రాజు షెట్కార్, సుభాష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక బసవేశ్వర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ సన్మాన కార్యక్రమానికి సమాజ్ బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వివిధ పార్టీలకు చెందిన లింగాయత్ సమాజ్ నాయకులు సైతం పాల్గొనాలన్నారు.



రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ జహీరాబాద్

నూతనంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో శివ సేన రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా వారి కార్యాలయంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మండలంలోని ఔదాత్ పూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఔదద్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో ఉన్న మట్టిని రాళ్లను జెసిపి టాక్టర్ల ద్వారా తీస్తూ అక్రమంగా కర్ణాటక రోడ్డు మరమ్మతుల కోసం ఒక కాంట్రాక్టర్‌కు 1000 నుంచి 2000గా వరకు డిమాండ్ చేస్తున్నారని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, దీనిపైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సంబంధిత ఎంఆర్‌ఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు సందర్శించి తవ్వకాలను నిలిపివేశారు. అందుకుగాను సంబంధిత తవ్వకాలు చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

జహీరాబాద్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కాశీనాథ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎస్ఐగా ఎం.కాశీనాథ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ ఎస్ఐ పనిచేసిన లక్ష్మారెడ్డి పటాన్చెరుకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. ఎవరైనా విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ వద్ద రిపోర్ట్ చేసేందుకు వెళ్లారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిపార్టీలు యువతకు పెద్దపీట వేయాలని నవభారత్ నిర్మాన్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. రాజకీయాల్లో యువత పాత్ర కీలకంగా మారిందని అన్ని పార్టీల జెండాలు, అజెండాలను యువత తమ భుజ స్కందాలపై మోసి ప్రజలవద్దకు తీసుకెళున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో యువత పాత్ర కీలకమని మెట్టుశ్రీధర్ అన్నారు. ఆధునిక యుగంలో సోషల్ మీడియా ద్వారా అన్ని పార్టీల కార్యకలాపాలను ప్రజల వద్దకు చేర్చడంలో యువత పాత్ర కీలకమని భవిష్యతులో బలమైన నాయకత్వాన్ని దేశానికి అందించడానికి రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత అధికంగా ఇవ్వాలని మెట్టుశ్రీధర్ అభిప్రాయ పడ్డారు.



12వ వార్డు సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజ్, కల్వర్టు, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించాలని ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ జె. జెగ్జీవన్‌కు శనివారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, మునిసిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులు, కాలనీలు, బసవేశ్వర్ చౌక్ నుంచి రాజీవ్ చౌక్, కూర గాయల మార్కెట్ రోడ్లపై వర్షపు నీళు నిలకుండా మురికి కాలువలు శుభ్రం చేయ డానికి, వాటర్ లాగింగ్ పాయింట్స్‌పై స్యానిటేషన్ టీమ్స్ ను ఏర్పాటు చేయాలని మునిసిపాలిటీ కమిషనర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి మజర్, అమ్జెద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులుగా నాగరాజ్



నవతెలంగాణ-సంగారెడ్డి

భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులుగా శివంగుల నాగరాజ్, సంగారెడ్డి ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా వినోద్ కుమార్‌లను నియమించారు. ఈ మేరకు సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి నియామక పత్రాన్ని సంగారెడ్డి పట్టణ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షులు శివంగుల నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన పట్టణ జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మందుల నాగరాజు, బిజెపి నాయకులు కసిని వాసు జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ శ్రీనివాస్ రెడ్డి, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

సింగూరు నీటి కోసం రైతుల ఎదురుచూపులు

- నారు పోశాం, కానీ నీరు లేదు
- తీవ్ర ఆందోళనకు గురవుతున్న రైతులు



నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏకైక ప్రాజెక్టు సింగూరు. ఈ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా ప్రతీయేడు వ్యవసాయం కోసం నీటిని విడుదల చేశారు. కానీ ఈ యేడు ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం రైతులు వరి పంట వైపు మొగ్గు చూపారు. అందుకు పంట పొలాల్లో నారు మళ్లను పెంచారు. ఇప్పుడిప్పుడే కొందరు రైతులు తమ బోరు బావుల వద్ద నాట్లు వేస్తున్నారు. సింగూరు కాలువపై ఆధారపడ్డ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట సాగు కోసం ప్రయివేటు వడ్డి వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి తమ నారుమళ్లను సిద్ధం చేశామని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ నారుమళ్లకు సైతం నీరు లేక ఎండిపోయే దశకు



చేరుకున్నాయని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు . ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడా సింగూరు ఎడమకాల ద్వారా నీరు వస్తుందని ఉద్దేశంతో పలు గ్రామాల రైతులు నారుమల్లు వేశారు. కానీ ఇప్పటికీ వర్షాకాలం మొదలై రెండు నెలలు గడిచినా ఎడమ కాలువ ద్వారా చుక్క నీరు వదలకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు . అసలు ఈసారి సింగూరు నీరు విడుదల చేస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆందోల్ నియోజకవర్గం నుంచి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ గెలిచి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు. కావున మంత్రి స్పందించి సింగూరు ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువ ద్వారా రైతులసాగు కోసం వెంటనే నీటిని విడుదల చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సింగూరు కాలువపై ఆధారపడ్డ రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కావున ఇప్పటికైనా మంత్రి స్పందించి సింగూరు నీటిని విడుదల చేసి తమను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలు, అభిమానులకు ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం అన్నారు. ఝరాసంఘం మండలం మేదపల్లి గ్రామానికి చెందిన నర్సింలు తల్లి అనారోగ్యంతో బాధపడుతూ.. జహీరాబాద్ పట్టణంలోని స్నేహ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా.. ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అధైర్య పడొద్దని నరసింహులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతోపాటు నబిసాబ్, చంగల్ జైపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రూ 3.50 లక్షల విలువైన నిషేధిత గుట్కా పట్టివేత



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో రూ 3.50 లక్షల విలువ చేసే నిషేధిత గుట్కాలను సిసిఎస్, బొల్లారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం నమ్మదగిన సమాచారం మేరకు సీసీఎస్, బొల్లారం పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. గుట్కాలను విక్రయిస్తున్న దత్తు రూ 2 లక్షలు, రాకేశ్ రూ 80 వేలు, అంకుర్ అగర్వాల్ రూ 70 వేల విలువ చేసే గుట్కా సంచులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ దశరథ్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు నిషేధిత గుట్కాను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ గుట్కా పట్టివేతలో బొల్లారం హెడ్ కానిస్టేబుళ్లు మల్లేశం, విజేయందర్, సంజయ్, చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు మోతిరామ్, సిసిఎస్ పోలీసులు ఉన్నారు.

హైకోర్టు జడ్జి టి.మాధవి దేవి, అనిల్ కుమార్‌లకు సత్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

అదనపు సబ్‌కోర్టు ప్రారంభోత్సవ నిమిత్తం సంగారెడ్డికి విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు టి.మాధవి దేవి, అనిల్ కుమార్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గం ఘనంగా సత్కరించారు. అనంతరం అదనపు సబ్ కోర్టు ప్రారంభోత్సవం తర్వాత బార్ అసోసియేషన్‌లోని గ్రంథాలయానికి న్యాయమూర్తులు విచ్చేసి తమ సందర్శనను నమోదు చేశారు. తదనంతరం బార్ అసోసియేషన్ హాలును సందర్శించి, అసోసియేషన్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్న భోజనశాలను సందర్శించి అభినందించారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులైన పార్కింగ్, అదనపు మెజిస్ట్రేట్ కోర్టు, అన్ని కోర్టులలో తగిన సిబ్బందిని మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి న్యాయమూర్తులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సూరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంబరీష్, సంయుక్త కార్యదర్శి రమేష్ రాజ్, మిగతా కార్యవర్గ సభ్యులు మాధవి, అశోక్, ఆంజనేయులు, రమాదేవి, విజయ్, వినోద్, నిజాముద్దీన్, లలిత, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన వారందరిని రిలీవ్ చేయాలి

- లెఫ్ట్ ఓవర్ ఖాళీలలో పదోన్నతులు ఇవ్వాలి
- టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

బదిలీ అయిన వారందరినీ రిలీవ్ చేయాలని, లెఫ్ట్ ఓవర్ ఖాళీలలో పదోన్నతులు ఇవ్వాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ హాజరై మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ వెంటనే రిలీవ్ చేయాలని, లెఫ్ట్ ఓవర్ ఖాళీలలో తదుపరి సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బదిలీలలో ఐచ్చికాలలో జరిగిన పొరపాట్లను సవరించి, న్యాయం చేయాలన్నారు. జిల్లాలో అక్రమ సస్పెన్షన్లను నివారించాలన్నారు. జిల్లాలో యస్‌సిసి అధికారుల బదిలీల విషయంలో జిల్లా విద్యాధికారి బదిలీ నిబంధనలను పట్టించుకోక పోవడం సరికాదన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగారం శ్రీనివాస్, అనుముల రాంచందర్‌లు మాట్లాడుతూ పెండింగులో ఉన్న జిపిఎఫ్, టీఎస్ జీఎల్ఐ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. పదోన్నతులు, బదిలీ అయిన ఉపాధ్యాయులు వెంటనే సప్లమెంటరీ బిల్లులు సబ్మిట్ చేసిన వెంటనే క్రెడిట్ అవుతున్నాయన్నారు. కావున ఉపాధ్యాయులు వెంటనే బిల్లులు యస్‌టిఓ లకు సబ్మిట్ చేయాలని కోరారు. బదిలీలలో సోషల్ విషయంలో జరిగిన తప్పిదాలను సవరించాలని కోరినా అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, రాజారెడ్డి, సోమశేఖర్, నాగేశ్వర్, జీవన్ రావ్, కంరోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, నాసర్ పటేల్, విజయ భాస్కర్, పాండురంగారెడ్డి, దుర్గం నర్సింలు, అశోక్ కుమార్, బాబు రావ్, ఇర్షాద్, జగదీశ్వరయ్య, దీపక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తా



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు సేవనే లక్ష్యంగా ప్రజల ముందుకు వస్తున్నానని ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని యువ నాయకులు గుర్రపు మచ్చేందర్ అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా అశోక్ షెట్కార్ ఫామ్‌హౌస్‌లో శనివారం అభిమానులు, శ్రేయభిలాషుల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. బాలసదనంలోని పిల్లలతో కలిసి కేక్‌కట్ చేసి వారికి పండ్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుఱ్ఱపు మచ్చేందర్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో సేవ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమం కోసం ఇష్ట జూనియర్ కళాశాల



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థుల సంక్షేమం కోసమే ఇష్ట జూనియర్ కళాశాల పని చేస్తుందని ఇష్ట జూనియర్ కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఇష్ట జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో జనరల్ హెల్త్ చెకప్, డెంటల్ చెకప మెంటల్ హెల్త్ ఎగ్జామినేషన్ విద్యార్థులకు నిర్వహించారు. గోకుల్ వెంకటేశ్వర హాస్పిటల్స్, గౌతమి డెంటల్ హాస్పిటల్ నుంచి ఆరోగ్య నిపుణులు తమ అద్భుతమైన సేవలను అందించారు. ముఖ్య అతిథి డాక్టర్ జి.శ్రీహరి (మేనేజింగ్ డైరెక్టర్, గోకుల్ వెంకటేశ్వర హాస్పిటల్స్) డా.ఎస్.రాజచైతన్య శిబిరంలో పాల్గొని విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై ప్రసంగించారు. ఇష్ట జూనియర్ కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్‌ల అంతిమ లక్ష్యం పిల్లల శారీరక మానసిక సమగ్ర అభివృద్ధి అని అన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

మురికి నీరు పోకుండా నాలాలో అడ్డుకట్ట



నవతెలంగాణ-చౌటకూర్

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం వెండికోల్ గ్రామంలో ఎస్‌సి కాలనీలో గత ఆరు నెలల నుంచి నాలాల నుంచి మురికి నీరు పోకుండా నాలలో రాళ్లు, కట్టెలు అడ్డు పెట్టారు. దీంతో మురికి నీరు రోడ్డుపైకి వచ్చి పంట పొలాలకు వెళ్లే రహదారి గుంతలు పడి మురికి నీరు నిల్వడంతో దుర్వాసన వస్తుంది. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ సెక్రెటరీ, గ్రామ మాజీ సర్పంచ్‌లు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇండ్లలోని వాటర్‌ని మోరి కాలువలకు వదలడం జరుగుతుంది. గత 15 ఏండ్ల క్రితం మోరిని కట్టడం జరిగింది. ఆ స్థలం తనది అని కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో నుంచి పంట చేలల్లోకి వెళ్లే దారిలో నీటిని వదలడం జరిగింది. నాలలో రాళ్లు, కట్టెలు వేసిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చైతన్యలో ఘనంగా 'గ్రీన్ ఇండియా మిషన్'



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి చౌరస్తా వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొండాపూర్ డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం వెంకట్, అకాడమిక్ కోఆర్డినేటర్ స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశం, హైస్కూల్ డీన్‌మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామూహిక లింగార్చన శుభారంభం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో గల వీరశైవ సమాజం, చౌకి మఠం వారి ఆధ్వర్యంలో సామూహిక లింగార్చన కార్యక్రమం జగద్గురువులవారు శనివారం పంచాక్షరి మంత్ర ఉపదేశంతో కార్యక్రమం శుభారంభం చేశారు. సామూహికంగా నిర్వహించే పంచాక్షరి మహామంత్ర జపం ఎంతో ఉత్కృష్టమైనదని, ఇలాంటి జపయోగంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని ఇలాంటి అవకాశం సదాశివపేట భక్తులకు దక్కింది అని జగద్గురువులు అన్నారు. శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 జగద్గురువులు డాక్టర్. చంద్రశేఖర శివాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున తొమ్మిది రోజులపాటు నిర్వహించే శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ, సామూహిక ఆధ్యాత్మికమైన కార్యక్రమాల వల్ల లోకమంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో విరాజిల్లుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం, చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, కోశాధికారి పులు మామిడి వీరేశం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, సమాజం గౌరవ సభ్యులు, అర్చక పురోహితులు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ కూడా అన్నప్రసాద అవతరణ లింగైక్య తోట శరణమ్మ-సదాశివుడు పటేల్, తోట మాణిక్యమ్మ- శంకరప్ప పటేల్ వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.

ఓపెన్ జిమ్ కొరకు ఆర్థిక సహాయం



కంఠరెడ్డి తిరుపతిరెడ్డి
నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం టీమ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ పరికరలకై శనివారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి, రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం టీం ఆరోగ్యం కొరకై గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం. ఈ రోజుల్లో ఆరోగ్యమైన జీవితానికి వ్యాయామం ఎంతో ఉపయోగమన్నారు. ఈ గ్రామం మాదిరిగానే వేరే గ్రామాల యువకులు ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు శ్రీకారం చుట్టాలని మండల ప్రజలకు అన్ని ఎల్లవేళలా సాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు, చింతల స్వామి, సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, అందే కొండల్ రెడ్డి, జితేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీబాల్రెడ్డి, కిష్టారెడ్డి, రాములు గౌడ్, తాడే మల్లేశం, సంఘ స్వామి, కొమ్మాట చంద్రయ్య, బజారు కొండయ్య , చికటి వెంకటేశం, రెడ్డి శెట్టి రవీందర్ ఆరోగ్యమే మహాభాగ్యం టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన రైతుల రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-నర్సాపూర్

కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు కింద చేపట్టనున్న సంగారెడ్డి కాల్వ రీచ్ 2ను రద్దు చేయాలని కోరుతూ నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శనివారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సంగారెడ్డి కెనాల్‌ను రద్దు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చేంత వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సింహారెడ్డి, మహేష్ గౌడ్, కిష్టా గౌడ్, పెంటయ్య, యాదవ్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

నంబర్ లేని వాహనాలపై నజర్

- మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

రోడ్డుపై వెళ్తున్న క్రమంలో ఆ వాహన ఏదైనా ప్రమాదానికి గురై ఎవరైనా మృతి చెందితే, ఆ వాహనానికి నంబర్ ప్లేట్ లేకుంటే, ఇక మరణించిన వ్యక్తిని గుర్తించే వరకు పోలీసుల కంటి మీద కునుకు ఉండదు. నంబర్ లేని వాహనం పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు ముఖానికి ముసుగులు వేసి ఓ కాలనిలో చోరీకి పాల్పడి పరార్ అయితే ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉన్నా చోరికి పాల్పడిన వారిని గుర్తించడం పోలీసులకు కష్టంగా మారుతోంది. ఇలాంటి ఘటనలు దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు నంబర్ ప్లేట్ లేని వాహనలపై నజర్ పెట్టి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆయా పోలీసు స్టేషన్లకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. జిల్లా వ్యాప్తంగా నంబర్ లేకుండా తిరుగుతున్న వాటిని గుర్తించి సరైన పత్రాలు లేని వాటిని సీజ్ చేయడం, పత్రాలు ఉండి నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోని వాహనదారులకు జరిమానా విధించడం వంటి చర్యలకు పోలీసులు నడుం బిగించారు.

ప్రతి ఐదింటిలో ఓ బండికి..

జిల్లా వ్యాప్తంగా నడుస్తున్న ద్విచక్ర వాహనాలలో ప్రతి ఐదింటిలో ఒక వాహనానికి నంబర్ లేకుండా తిరుగుతున్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. దీంతో నంబర్ లేకుండా తిరుతున్న వారు ఉద్దేశపూర్వకంగా నంబర్ ప్లేట్లను తొలగించి వాహనాలను నడుపుతున్న లేక ఏదైనా నేరలకు పాల్పడిన సమయంలో కాని ఇటీవల పోలీసులు ఫొటోలు తీసి జరిమానా వేయడాన్ని తప్పించుకోవడానికి అలా చేస్తున్నారా. అనే అనుమానాలు పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట పోలీసులు స్పెషల్ డ్రైవ్‌తో తనిఖీలు చేపట్టి నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. నంబర్ లేకుండా తిరిగే వారిని నేరస్థులుగానే పోలీసులు భావిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పోలీసులు నంబర్ లేకుండా తిరిగే వాహనాలను విడిచి పెట్టేది లేదని వారు పేర్కొన్నారు.

మైనార్లపై దృష్టి..

ఇటీవల మైనర్‌ల డ్రైవింగ్ పెరిగి పోవడంతో పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై కూడా పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మైనర్ల కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తూ మైనర్లు డ్రైవింగ్ చేస్తే జరిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. రెండో సారి పట్టుబడితే ఆ వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహనం ఎవరి పేరుపై ఉందో వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నంబర్ లేకుంటే నేరస్తులే..



వాహనాలకు నంబర్ లేకుండా నడిపే వారందరు నేరస్తులుగానే భావించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హై సెక్యూరిటీ ప్లేట్ వాడితే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కొంత మంది ఉద్దేశపూర్వకంగా నంబర్ ప్లేట్ తొలగించడం నంబర్ కనిపించకుండా చేసి వాహనాలను నడుపుతున్నారు. ఉన్నతాధికారులు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శంకర్ తెలిపారు.

జీవన్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది జీవన్ రెడ్డి జీపీగా నియమితులైన సందర్భంగా కోర్టు ఆవరణలో ఆయనను కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు చెబుతూ, అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసు అంజయ్య, సిద్దిపేట అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిమి బిక్షపతి, ప్రముఖ న్యాయవాది రోహిణి రెడ్డి, మల్లేశం, న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ సరఫరా అంతరాయం

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల ట్రిమ్మింగ్, గాంధీ విగ్రహం వద్ద ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్ చేసే పని ఉన్నందున ఆదివారం కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సిద్దిపేట టౌన్ సబ్ డివిజన్ ఏడీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గం॥ వరకు 11 కేవీ నంగునూరు టౌన్ ఫీడర్ పైన కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెప్పారు.విద్యుత్ వినియోగదారులు, రైతులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

ఎస్సీ కార్పోరేషన్ చైర్మెన్ కలిసిన రాసూరీ



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చెర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ప్రీతంను శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించినట్టు ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరీ మల్లికార్జున్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దరువు ఎల్లన్న, మాంకాలి ప్రవీణ్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు

-కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం
నవ తెలంగాణ- గజ్వేల్

శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు, స్వామి శేషవస్త్రాలను శనివారం కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం బాలమణి దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా యెలగందుల రాంచంద్రం మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. నేడు రామకోటి రామరాజు రామ నామమే ఎక లక్ష్యంగా భావించి చేస్తున్న సేవ అమోగమన్నారు.అయన సేవకు భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం రామకోటి రామరాజును యెలగందుల రామచంద్రం ఘనంగా సన్మానించారు

జులై 16న మొక్కలు నాటే కార్యక్రమం

చైర్ పర్సన్ పూర్ణిమశంకర్
నవతెలంగాణ - కొండపాక

కొండపాక శివారులోని సత్య సాయి ప్రశాంతి నికేతనం మహిళ కళాశాలలో ఈనెల అనగా జులై 16న మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కళాశాల చైర్ పర్సన్ పూర్ణిమశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ మను చౌదరి, ప్రముఖ సినీ నటుడు సుమన్ వస్తున్నారని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే సమావేశం ఉంటుందని పేర్కొన్నారు

వితంతు పెన్షన్ డబ్బులు తిరిగి చెల్లించాలని నోటీసులు



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని భీమ్ రావుపల్లి గ్రామానికి చెందిన నంగునూరు సువర్ణ అనే వితంతు మహిళకు వితంతు పెన్షన్ డబ్బులు తిరిగి జమ చేయాలని సెర్ప్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగి భార్య అయిన సువర్ణకు భర్త చనిపోవడంతో ప్రభుత్వం నుంచి పెన్షన్ వస్తుంది. అదేవిధంగా వితంతు పెన్షన్ కూడా పొందుతున్నది. నవంబర్ 2014 నుంచి మే 2024 వరకు పెన్షన్ తీసుకోవడంతో, పెన్షన్‌గా పొందిన మొత్తం రూ.1,72,928లు తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేశారు.

పాండురంగ ఆశ్రమం 93వ ఆషాడి ఉత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ పండరీపురంగా ప్రసిద్ధి గాంచిన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని పాండురంగ ఆశ్రమం 93 ఆషాడి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద భారతీ స్వామి వారికి పాదుకాపూజను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆశ్రమ నిర్వహకులు అన్ని ఏర్పాట్లను చేశారు.ఆశ్రమంలో ఆరు రోజులపాటు జరిగే పూజ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మదునూరి వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు అప్పాల సత్యనారాయణ శర్మ, అప్పాల విఠల శర్మ, అప్పాల రసరాజ శర్మ, అప్పాల మాధవ శర్మ, రాధపతి శర్మ, శివ కుమార్ శర్మ, బావానంద శర్మ, శ్రీధర్ శర్మ, తదితరులున్నారు.

21న గురు పౌర్ణమి ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ - సిద్దిపేట

శ్రీ షిరిడీ సాయి బాబా సేవా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా 21న ప్రత్యేక పూజలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, శ్రీ షిర్డి సాయి బాబా సేవా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ కొండ కృష్ణమూర్తి, అధ్యక్షులు గందే శ్రీనివాస్‌లు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు గాడిపల్లి తిరుపతి రెడ్డి, కార్యదర్శి తడ్కమడ్ల నర్సయ్య, సహాయ కార్యదర్శి వడితల ప్రభాకర్ రావు, కోశాధికారి నల్ల శివానందం, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

దృఢ సంకల్ప కృషితోనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం



నవతెలంగాణ-తూప్రాన్

దృఢ సంకల్ప కృషితోనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ రోడ్లపైకి వచ్చి ఉద్యోగ నోటిఫికేషన్లు రద్దు చేయాలని పనిగట్టుకొని ఏదో సాధించడానికి పోరాటం చేసి సమాజాన్ని ఉద్ధరిస్తున్నాం అనే వారికి ఉద్యోగాల విలువ ఏమి తెలుసు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే కలను తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలను కుంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. ప్రతిపక్షాలు మాత్రం నిరుద్యోగులను నిరుద్యోగులుగానే ఉండాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగ వేటలో ఉన్న నిరుద్యోగులు గత ప్రభుత్వంలో నోటిఫికేషన్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణలో ఖాళీగా ఉన్న వివిధ శాఖలకు సంబంధించి ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి నిరుద్యోగులకు బాసటగా నిలిస్తే పనిగట్టుకొని ప్రజా ప్రభుత్వ పాలనకు వ్యతిరేక శక్తులు రాష్ట్రంలో ఏకమై యువత ఇంకా నిరుద్యోగులుగానే ఉండాలని కోరు కుంటున్నారు. స్వార్థ ప్రయోజనాలకు వినియోగించు కోవాలని ప్రతిపక్ష పార్టీలు చూస్తున్నాయి. ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల్లో ఉద్యోగం సంపాదించాలని చాలామంది సన్నద్ధంగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఆశగా చూసే నిరుద్యోగులను రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం సిగ్గుచేటన్నారు. లక్షల మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశగా చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తే పోటీ పరీక్షలో ఉద్యోగం సాధించలేని వారు ఎంచుకున్న వివిధ రంగాల్లో ఉపాధి పొందే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యేవారు పూర్తిగా అందులో నిమగ్నమై ఉంటారు. నిరుద్యోగులకు సమయం లేదని, ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే వాళ్ళు ఎలా సన్నద్ధం అవుతారని అనడం ఆశ్చర్యంగా అనిపిస్తుంది. వెంటనే ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను తీర్చడానికి తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి సహకరించాలి. ప్రభుత్వానికి సహకరించకుండా నిరుద్యోగుల జీవితాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూసి ఏ పార్టీ అయినా భవిష్యత్తులో భూస్థాపితం అవుతుంది. ఉద్యోగాల పోటీ పరీక్షలను ఆపాలని చూసేవారు, పరీక్షల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగుల ఆగ్రహానికి గురవుతారన్నారు.

విచ్చలవిడిగా విద్యుత్ వాడితే అంతే







నవతెలంగాణ-గజ్వేల్

విచ్చలవిడిగా విద్యుత్తును వాడితే బిల్లులు వాయించేస్తున్నాయి. చూసి కాల్చుకోండి, విద్యుత్తును ఆదా చేసుకోండి. విద్యుత్తు విచ్చలవిడిగా వాడితే బిల్లుల మోత తప్పదు అన్నట్లు గజ్వేల్ విద్యుత్ కార్యాలయం వద్ద బిల్లులు చెల్లించేందుకు వస్తున్న కష్టమర్లకు సూచనప్రాయంగా సూచిస్తున్నారు. కార్యాలయం విద్యుత్ బిల్లుల కౌంటర్ వద్ద ఈ దృశ్యం నవతెలంగాణ కెమెరాకు చిక్కింది..

గోడకు యూనిట్ల పరంగా వచ్చే విద్యుత్తు బిల్లుల గురించి వివరించారు. వాటిని చూసి కూడా వినియోదారులు ఎక్కువ వాడితే విద్యుత్ బిల్లుల భారం పడుతుందని సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఇది మంచి మాట అంటూ వినియోదారులు చర్చించుకోవడం కనిపించింది. ఇంటి, దుకాణాలకు యూనిట్ల పరంగా వాడితే ఎంత ఎంత బిల్లు వస్తుందని లెక్కలవారిగా వివరించారు. ఎల్‌టిఐ డొమెస్టిక్ కింద బిల్లులు ఈ విధంగా ఉన్నాయి.

ముందుగా ఇంటికి వాడితే యూనిట్ల వారిగా లెక్కలు చూస్తే యూనిట్ల పరంగా ఈ విధంగా ఉన్నాయి.0.50. ఒక యూనిటు వాడితే రూ 1.45 రూపాయలు వరకు వర్తిస్తుంది. అదేవిధంగా 51 యూనిట్ నుంచి 100 వరకు యూనిట్లు వాడేవారికి ఒక్కొక్క యూనిట్కు రూ 2.60 పైసలు చొప్పున వర్తిస్తుండగా 0.100 వరకు యూనిట్లు వాడుతున్న వారికి ఒక్కొక్క యూనిట్‌కు రూ 3.30 పైసలు చొప్పున బిల్లు వస్తుండగా 101 యూనిట్ నుంచి 200 యూనిట్ల వరకు నెలకు వాడితే ఒక్కొక్క యూనిట్‌కు రూ 4.30 రూపాయల చొప్పున బిల్లు వస్తుంది. ఎల్‌టిఐ 100 యూనిట్లు పైగా వాడితే ఇలా వస్తుంది. 0-200 యూనిట్లు వాడితే ఒక్క యూనిట్‌కు రూ 5 వస్తుంది. 201యూనిట్ నుంచి 300. యూనిట్ల విద్యుత్ వాడితే ఒక్కొక్క యూనిట్‌కు రూ7.20. లు వస్తుంది.301 యూనిట్ల నుంచి 400 యూనిట్ల వరకు వాడితే ఒక్కొక్క యూనిట్‌కు రూ 8.50 లు చెల్లించవలసిందే. అదేవిధంగా 401 యూనిట్ల నుంచి 800 యూనిట్ల వరకు విద్యుత్ వాడితే ఒక్కొక్క యూనిట్కు రూ.9 లు పడుతుందని విద్యుత్ అధికారుల సమాచార బోర్డు చెబుతుంది. ఆ పైగా 800 యూనిట్లు వాడినట్లయితే ఒక్కొక్క యూనిట్కు రూ.9.50 లు బిల్లు మోగుతుంది.

దుకాణ సముదాయలకు..

0.50 విద్యుత్ యూనిట్లు 50 కిలో వాట్స్ లో రూ 6 లు వర్తిస్తాయి. 0.100 యూనిట్ల పరంగా కిలో వాట్స్ 60 వాడితే ఒక్కొక్క యూనిట్కు రూ 7.50 లు వస్తుండగా,101 యూనిట్ల నుంచి 300 యూనిట్ల వరకు వాడే వ్యాపారులు 60 కిలో వాట్స్ కు రూ8.90 బిల్లు పడుతుందని విద్యుత్ అధికారుల సమాచారం. అదేవిధంగా 301 యూనిట్ల నుంచి 500 యూనిట్లు వాడే వ్యాపారులు 60 కిలో వాట్స్ ఒక్కొక్క కిలో వాట్స్ కు.రూ.9.40.లు పడుతుంది. 500 యూనిట్లకు పైగా ఒక్క కిలో వాట్స్ వాడితే 60 కిలోవాట్స్ రూపంలో రూ 10 ల చొప్పున బిల్లు పడుతుందని చెప్తున్నారు.

మహిళలను మోసం చేస్తున్న ప్రభుత్వం

- వైస్ ఎంపీపీ పోలీసు రాజులు



నవ తెలంగాణ- మిరు దొడ్డి

ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు అని మాయ మాటలు చెబుతూ డీలక్స్ బస్సులో ఆఫర్ల పేరుతో డబ్బులను కాజేస్తూ వారిని మోసం చేస్తుందని వైస్ ఎంపీపీ పోలీసు రాజులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను మభ్యపెడుతూ ఉచిత బస్సు పక్కన దారి పట్టే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. ఉచిత బస్సు పాసులని చెబుతూ డీలక్స్‌లో ఎందుకు ఆఫర్ పెట్టినారో చెప్పాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. ఇలాగే రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల పేర్లు మార్పు చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డీలక్స్ బస్సులకు పర్మిషన్ ఇస్తూ, ప్రయివేటు బస్సుల్లో ఉచిత చీరతో పాటు అనేక రకాలుగా ఉచిత ఆఫర్‌లు పెట్టడం ఎంతవరకు సమంజసంమని మండిపడ్డారు. డీలక్స్ బస్సు పేరుతో మహిళల నుంచి డబ్బులు కాజేయడం సరికాదని అన్నారు.

చదువుతో ఏదైనా సాధించవచ్చు



నవ తెలంగాణ- మిరుదొడ్డి

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని, చదువుతో ఏదైనా సాధించవచ్చని బాలుర పాఠశాల కలశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం అల్వాల పెద్ద చెప్యాల కూడలిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు దయాకర్, కృష్ణమూర్తి, వెంకటరమణ, తిరుపతి రెడ్డి, చాంప్ల, గణేష్, సునీత, ప్రవళికలను ఇంటర్మీడియట్ విద్యార్థులు శాలువా కప్పి సన్మానించారు. విధి నిర్వహణలో చేపట్టిన పలు కార్యక్రమాలను గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. బదిలీపై వచ్చిన నూతన ప్రిన్సిపల్ రఘునందన్ కు విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, యాదగిరి, సుకుమార్ పాల్గొన్నారు


మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆకుల రజిత మాట్లాడుతూ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు బ్యూటిఫికేషన్, పట్టణంలోని జంక్షన్ల అభివృద్ధి కోసం టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ. 20 కోట్లు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనిత రెడ్డి, కౌన్సిలర్లు నళిని దేవి, బోజు రమాదేవి రవీందర్, స్వర్ణలత, లావణ్య, పద్మ మ్యాదరబోయిన శ్రీనివాస్, కల్పన, వల్లపు రాజు, సుప్రజ, కోఆప్షన్ మెంబర్లు శంకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా యాదగిరి యాదవ్



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన ఈరప్ప యాదగిరి యాదవ్‌ను నియమిస్తూ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ కృష్ణయ్యకు శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించి నందుకు సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులకు, మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారం, బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన భాద్యతలను తన శాయ శక్తులా నెరవేరుస్తానని అన్నారు. బీసీల అభ్యున్నతి పోరాడతానని, బీసీలకు అన్ని రంగాలలో తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని వాగ్దానం చేశారు. బీసీ అందరికీ కలుపుకుని ముందుకు సాగుతానని, ఎవరికీ ఎలాంటి సమస్యలున్నా వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని, బీసీలకు ఏక్కడైనా అన్యాయం జరిగితే ఊరుకోబోనని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని జిల్లాల బీసీ కమిటీలను ప్రకటిస్తామని, మండల, గ్రామ కమిటీలను, విద్యార్థి నాయకులను జిల్లా, మండల స్థాయిలో నియమించి, బీసీల హక్కుల సాధన మొదలు పెడదామని, పోరాటాలకు పురిటిగడ్డగా పేరు ఉన్న మెదక్ జిల్లాను తొలి స్థానంలో ఉంచుదాం అని ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా నియమితులైన యాదగిరి యాదవ్ పిలుపునిచ్చారు.

శివసేనారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వంశీ రెడ్డి



నవ తెలంగాణ - మిరుదొడ్డి

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా శివసేన రెడ్డి నియమితులైన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో దుబ్బాక యూత్ కాంగ్రెస్ నాయకులు ఎల్లన్నగారి వంశీ రెడ్డి, మెదక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డిలు శివసేన రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ప్రతి విద్యార్థికి విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు.

సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ- గజ్వేల్



ప్రజలకు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు అక్కారం రాజు యాదవ్ అన్నారు. శనివారం తన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆరు గ్యారెంటీలు దశలవారు అమలు చేస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఉచిత 200 యూనిట్ల విద్యుత్, రూ.500 లకు గ్యాస్ పంపిణీ గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేదని దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా ఆదరణ రోజురోజుకు పెరుగుతుందన్నారు. డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. గజ్వేల్ మండలంలో వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ కైవాసం చేసుకుంటున్నది అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలకు ప్రజలకు నర్సారెడ్డి అందుబాటులో, కష్టసుఖాల్లో ఉంటున్నారని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
ఆదివారం | 14 జులై 2024 | www.navatelangana.com

చెత్త సేకరణ కొరకు కొత్త వాహనం ప్రారంభం

- కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్ అబ్దుల్ మొయిజ్

నవ తెలంగాణ - సిద్దిపేట



33వ వార్డులో చెత్త సేకరణ కోసం కొత్త వాహనాన్ని ప్రజలతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించినట్టు వార్డు కౌన్సిలర్ తస్లీమ్ బేగం అబ్దుల్ మొయిజ్ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గత కొన్ని నెలల నుంచి పాత వాహనం ఉండటం వలన చెత్త సేకరణ నిర్వహణకు ఇబ్బందయిందని, ఈ సమస్యను మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి దృష్టి కి తేవడం ద్వారా వారు కొత్త వాహనాన్ని వార్డుకు కేటాయించరని తెలిపారు. వార్డు ప్రజలు చైర్ పర్సన్, కమీషనర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగొండ శ్రీనివాస్, సత్యం, గోరేమియా, సుధాకర్, నారాయణ చారి, నరహరి, బాలయ్య, మల్లేశం, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత, మునిసిపల్ జవాన్ భాను, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యమ గాయకుడికి ఘన సత్కారం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఉత్తమ తెలంగాణ ఉత్తమ ఉద్యమ గాయకుడిగా గడిపె మల్లేష్ ఎంపికై అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం హుస్నాబాద్ పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మల్లేష్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ ఎడ్ల తరబడి నిత్యం ప్రజల హక్కులు శ్రేయస్సు కోసం తన కళం, గళం వాయిద్యాలతో ప్రజలను చైతన్య పరుస్తున్న గడిపె మల్లేశ్‌కు ఉత్తమ గాయకుడిగా ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కనుకుట్ల శంకర్, జనగాం రాజు కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు యెడల వనేష్, అయిలేని సంజీవరెడ్డి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్ధన్, యువజన సమాఖ్య నాయకులు బిచ్చాల శ్రీనివాస్, కందుకూరి అంతయ్య, రాయికుంట మంజుల, అందే భవాని, తొందూరి రేవతి, దొంతరవేని రజిత తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే నర్సారెడ్డి పై ఆరోపణలు

- వాసవి లింగారావు

నవతెలంగాణ - కొండపాక



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి పై కొంతమంది ఓర్వలేక ఆరోపణలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసవి లింగారావు అన్నారు. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద శనివారం విలేకరుల సమావేశంలో మాటాడుతూ... నమ్మకపల్లి గ్రామంలో రైతు ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడాన్ని నర్సారెడ్డి పై రుద్దడం సరైనది కాదన్నారు. పేద ప్రజలకు ఆపద వస్తే ముందుండి నేనున్నానని చేయూతనిచ్చే మాజీ ఎమ్మెల్యేను ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నాడు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు పోతున్న అయనను ఆపేందుకు గిట్టని వారు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, యువజన అధ్యక్షులు పర్శరాములు, దుద్దెడ తాజా మాజీ సర్పంచ్ మహాదేవ్, పీఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, సిద్దులు, నరేశ్, కనకయ్య కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు

నవ తెలంగాణ - సిద్దిపేట



వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షురాలు వాణి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ గందె మంజుల శ్రీనివాస్ ఇంటిలో గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.గోరింటాకు ప్రకృతిలో దొరికే కలుషితం లేని పదార్థం అని, ఆర్టిఫిషియల్ రంగులతో అలంకరించుకునే దానికంటే సహజమైన గోరింటాకును పెట్టుకుంటే మంచిదని డాక్టర్లు, ప్రకృతి వైద్యులు చెప్తున్నారని అన్నారు. అలాగే వర్షాకాల ప్రభావంతో ఆషాఢం నుంచి వాతావరణంలో వచ్చే మార్పులకు గోరింటాకు పెట్టుకుంటే అంటురోగ ప్రమాదాన్ని నివారించవచ్చని పెద్దల అనుభవని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గందె మంజుల, నీరజ, అనిత, లత, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డీసీసీబీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

నవ తెలంగాణ - కొండపాక



డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కొండపాకలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద నాయకులు కేక్ కట్ చేసి, అనంతరం రుద్రేశ్వరాలయంలో పూజలు నిర్వహించి కొండపాక బాలుర బాలికల హాస్టల్ కేజీబీవీ విద్యార్థులకు, ఆనంద నిలయం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లింగారావు కనక రాములు, సురేందర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వరదరాజుల స్వామి కల్యాణం

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ మండల పరిధిలోని వరదరాజు పూర్ గ్రామంలో గల శ్రీ భూనీలా సమేత వరదరాజుల స్వామి సన్నిధిలో ప్రతి నెల శ్రీ వరదరాజ స్వామి మాస తిరునక్షత్ర శుభ సందర్భమున ప్రతి నెల "హస్తా నక్షత్ర" ము నందు స్వామి వారి "కళ్యాణ మహోత్సవము" ఘనంగా నిర్వహిస్తారు. శనివారం సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షులు గ్రామ తాజా మాజీ సర్పంచ్ దంపతులు అప్పాల స్వాతి , ప్రవీణ్ కుమార్‌లు భూనీలా సమేత వరదరాజ స్వామి వారి కల్యాణ మహోత్సవం అంత్యంత వైభవంగా కనుల పండువుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపాలచారి,పురుషోత్తమ చారి, భక్తులు, తదితరులున్నారు.

వర్షాల కోసం రైతుల పాట్లు

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో వర్షాల కోసం పలు గ్రామాల్లో రైతులు శనివారం బతుకమ్మ పాటలు, ఆటలు, కప్పల్ను కట్టెలకు బిగించి నీరు పోయడం, పలు దేవాలయాల్లో విగ్రహాలకు వర్షా పాశం పోయడం అటువంటి కార్యక్రమాలు నిర్వహించారు. గజ్వేల్, కోమటిబండ, అక్కారం, దాతర్ పల్లి, ధర్మ రెడ్డి పల్లి, తదితర గ్రామాలు నిర్వహించారు. నిత్యం వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గ ప్రాంతంలో వర్షాకాలంలో కురవలసిన వర్షం కురువకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై 45 రోజులు గడుస్తున్న భూమికి అనుగుణంగా తడిచే విధంగా వర్షాలు కురవకపోవడం వల్ల చాలామంది రైతులు ఇంకా విత్తనాలు వేయలేక పోయారు. మరికొందరు విత్తనాలు వేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. అడపా దడపకు కురుస్తున్న వర్షాలు భూమికి సరిపోవడం లేదు. తడి రావడంలేదని రైతులు పేర్కొంటున్నారు.

పంచాయతీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- తాజా మాజీ సర్పంచ్ స్రవంతి

నవతెలంగాణ-మద్దూరు

గ్రామ పంచాయతీలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మర్మముల తాజా మాజీ సర్పంచ్ సుందరగిరి స్రవంతి ఎస్‌పీఆర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ తాము సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధి కోసం రూ.లక్షల పెట్టుబడి పెట్టి సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, నిర్మించినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తయిన ఇప్పటి వరకు ప్రభుత్వం గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.లక్షల్లో అప్పులు తెచ్చి గ్రామాల అభివృద్ధి చేశామని, వాటికి మిత్తి కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు.

హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ -గజ్వేల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంద బోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, స్థలం ఉన్న వారికి ఆర్థిక సహాయం, మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేసి ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం కల్పించాలని కోరారు. వ్యవసాయ పనులు ప్రారంభం జరిగిన రైతు భరోసా అమలు కాలేదని, రైతు పెట్టుబడి ఖర్చు చేతు నుంచి పెట్టుకుంటే అప్పుల భారం అవుతుందని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ ఒకేసారి రూ.2 లక్షల చేయాలని డిమాండ్ చేశారు. స్థలం ఉన్నవారికి ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం పథకాన్ని వెంటనే ప్రారంభించి, గ్రామసభలు నిర్వహించాలన్నారు.గజ్వేల్ పట్టణంలో సమగ్రంగా సర్వే నిర్వహించి డబుల్ బెడ్



రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచలేకపోయారని పేర్కొన్నా రు.వికల ాంగులకు, వితంతులకు, వృద్ధులకు పెన్షన్లు ప్రభుత్వ హామీ ప్రకారం పెంచాలని, కార్మికులకు కనీస వేతనం పెంచాలని, గజ్వేల్ ప్రాంతం పరిధిలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు సందిటీ రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

- లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి
- బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులందరినీ విడుదల చేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి

నవ తెలంగాణ - సిద్దిపేట

పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, బదిలీ అయినా ఎస్జీటీ ఉపాధ్యాయులందరినీ విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సంజీవని పారా మెడికల్ కాలేజీలో జిల్లా అధ్యక్షులు షేక్ వలీ హమ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదోన్నతుల్లో నాన్ జాయినింగ్, లెఫ్ట్ ఓవర్ ఖాళీలకు రెండవ విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని, మల్టీ జోన్ 1, 2 లలో ఖాళీగా ఉన్న ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఆన్లైన్ విధానం ఎస్జీటీ ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయని, కానీ మొత్తం ఉపాధ్యాయులను పాత ప్లేస్ నుంచి విడుదల చేయలేదని, తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించి



బదిలీ అయిన ఉపాధ్యాయులందరిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్స్ బదిలీలకు సంబంధించి హైకోర్టులో ఉన్న కేసును సత్వరమే పరిష్కరించి బదిలీలు అమలు జరిగేలా చూడాలని, కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో గల ఖాళీల్లో, సిబ్బందికి బదిలీలు నిర్వహించిన అనంతరమే నూతన నియామకాలు చేపట్టాలని కోరారు. గురుకులాల టైం టేబుల్ సవరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల అరిశుభ్రతకై పారిశుధ్య కార్మికులను నియమించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింప చేసి, ఉద్యోగులతో సమానంగా అన్ని సెలవులు వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చిర్రా యాదగిరి, మేరి సుజాత, జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ , జిల్లా కార్యదర్శులు జి. వెంకట కిరణ్, కొడిపల్లి ప్రశాంత్ కుమార్, కె.కనకరాజు, డి .గిరిబాబు, ఎల్.యాదయ్య జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టీ. శివలింగం, దేవులపల్లి నర్సింలు, రామచంద్ర, జక్కుల నర్సింలు, రవి నాయక్, కాటం శ్రీనివాస్, జె. రాములు, కృష్ణమూర్తి, కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా లోని అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వైశ్య కుల సంఘం ఏర్పాటు సన్నాహక సమావేశం

- సమావేశ ప్రతినిధులు రాజు, వెంకటేశం

నవ తెలంగాణ - సిద్దిపేట

నేడు సిద్దిపేట పట్టణంలోని కరీంనగర్ రోడ్డులోని అయ్యప్ప టెంపుల్ దగ్గర రోడ్డు నెంబర్ 4లో గలచందా సురేష్ ఫామ్ హౌస్‌లో వైశ్య కుల సంఘ నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్న ట్లు సన్నాహక సంఘం ప్రతినిధులు కొత్తకొండ రాజు, తొడుపునూరి వెంకటేశంలు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో సుమారుగా 32 వార్డు వైశ్య సంఘాలు, 575 మంది వైశ్యులతో వైశ్య భవనం, 543 మంది వైశ్యులతో వైశ్య సంక్షేమ సమితితో కలిపి 34 సంఘాలు ఉన్నాయని, కానీ వైశ్య కుల సంఘం లేదన్నారు. సుమారుగా 6000 కుటుంబాలతో, 25 వేల జనాభాతో కూడి ఉన్న వైశ్య సమాజానికి ఒక కుల సంఘం అనేది లేనందున, మొత్తానికి వైశ్య సోదరులకు ఒక వైశ్య కుల సంఘం ఏర్పాడాలని సంకల్పంతో ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. వార్డు వైశ్య సంఘాల ప్రతినిధులు,ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు, వాసవి క్లబ్ ప్రతినిధులు, వైశ్య



భవన్ ప్రతినిధులు, వైశ్య సంక్షేమ సమితి ప్రతినిధులు, వివిధ వైశ్య సంఘాల ప్రతినిధులు, పట్టణంలోని వైశ్యులందరూ సన్నాహక సమావేశానికి హాజరుకావాలని కోరారు. భవిష్యత్తు కార్య చరణ పై చర్చించామని, కుల సంఘ నిర్మాణానికి అందరి సూచనలు, సలహాలు తీసుకోంటామని తెలిపారు. ప్రతి వైశ్య సోదరుడు హాజరై అమూల్యమైన సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సన్నాహక సంఘ ప్రతినిధులు చందా కొండ సురేష్, కాసనగొట్టు రవి(పప్పురవి), కొమరవెల్లి వెంకట రమణ, గౌరిషెట్టి దామోదర్, వంగపల్లి విఠల్, జిల్లా చిన్న, బచ్చు నాగరాజు, మంచాల దుర్గ ప్రసాద్, ఎర్రం రమేష్, కాసనగొట్టు సంతోష్, గరిపల్లి శ్రీనివాస్, నల్ల రవి, గందే సంతోష్ కుమార్, పోకల సంతోష్, పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



హుస్నాబాద్ రూరల్



అక్కన్నపేట

నవ తెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని గాంధీ నగర్, కుచనపల్లి, పందిళ్ళ, పొట్లపల్లి, మడుద, మహమ్మదాపూర్, పోతారం, జిల్లెల గడ్డ, మీర్జాపూర్, తోటపల్లి, గ్రామాలలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు బాధిత కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చందు మాట్లాడుతూ ప్రయివేట్ ఆసుపత్రిలలో వైద్యం చేసుకున్న వారికి చేదోడుగా ఉండేలా సీఎం రిలఫ్ ఫండ్ అందజేసినట్టు తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నరాజు, పొతుగంటి బాలయ్య, సంఘ కుమార్, తైలం విక్రమ్, గట్టు రాములు, బొంగోని శ్రీనివాస్, పోలు సంపత్, మడప యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు అక్కన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నుంచి మండలానికి మొత్తం 26 చెక్కులు (రూ.6 లక్షల 68 వేలు) మంజూరు అయ్యాయని, అట్టి చెక్కులను సంబంధిత వ్యక్తులకు ఆయా గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు. చెక్కుల మంజూరికి సహకరించిన మంత్రికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్విండో డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు బద్దం రాజిరెడ్డి, భూక్య వీరన్న నాయక్, పత్తిపాక త్రిమూర్తి, చొక్కం గణేష్, పంగ రాకేష్, వల్లపు పర్శరాములు, స్వామి, దామిడి మల్లారెడ్డి, లింగాల కనుకయ్య, రిక్కల కృష్ణారెడ్డి, బంధారం రాజయ్య, భైరగోని శ్రీనివాస్, లింగంపల్లి సారయ్య, ఏలేటి స్వామి రెడ్డి ఆయా గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలను సత్వరమే అమలు చేయాలి

- వృత్తి ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు తక్షణమే ఇవ్వాలి
- కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి



నవతెలంగాణ-చేర్యాల

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్య అధ్యక్షతన అయింది. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి హాజరై మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి, జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతి పత్రం ఇచ్చామని, ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు.వృత్తిలో ప్రమాదం వల్ల వందలాది మంది గీత కార్మికులు చెట్టు పై నుంచి పడి చనిపోవడం, వికలాంగులు అవ్వుతారని, వీటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు.టాడి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం చొరవతో సేఫ్టీ రోప్ 2022 లో యాదగిరిగుట్టలో రూపొందినప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. ఈ ప్రభుత్వం కూడా జాప్యం చేస్తుందని, తక్షణమే సేఫ్టీ మోకులు ఇచ్చి గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా అది నేటికి అమలు కాలేదన్నారు.ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని అన్నారు. పై డిమాండ్లను ఎక్సైజ్ శాఖ మంత్రి తక్షణమే వీటిపై స్పందించి వెంటనే అమలు చేయాలని కోరారు.బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన రూ. 22.20 కోట్లతో నిర్మించిన నీరా కేఫ్ ని ఎలాంటి సంబంధం లేని టూరిజం డిపార్ట్మెంట్ నుంచి తొలగించి టాడి కార్పొరేషన్ కి అప్పగించాలని సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఆగస్టు 18 లోపు నిర్మించాలని కోరారు. ఆగస్టు 2 నుండి 18 వరకు జిల్లాలో అమరుల యాదిలో కార్యక్రమం చేపడుతున్నామని దానిని జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు,గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కోహెడ కొమురయ్య గౌడ్, బండకింది అరుణ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనగోని నర్సింహులు, పచ్చిమడ్ల రవీందర్, బండి కుమార్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు,పంజాల రవి గౌడ్, ఆకుల కనకయ్య, పాల్గొన్నారు.

అవధాన విద్యకు మెతుకు సీమ పుట్టినిల్లు

- డాక్టర్ బోచ్కర్ ఓం ప్రకాశ్

తెలంగాణ - కొండపాక

అవధాన విద్యకు మెతుకు సీమ పుట్టినిల్లని ప్రముఖ అష్టావధాని డాక్టర్ బోచ్కర్ ఓం ప్రకాశ్ అన్నారు. కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శ్రీ విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రముఖ కవి బండకాడి అంజయ్య గౌడ్ అష్టావధానం చేశారు.సమావేశానికి అధ్యక్షత వహించిన ఓం ప్రకాశ్ మాట్లాడుతూ అష్టకాల నరసింహ రామశర్మ, గుమ్మనగారి లక్ష్మి నరసింహ శర్మ అష్టావధానం ప్రక్రియను సామాన్యుడి చెంతకు తీసుకువెళ్ళారని తెలిపారు. గౌరీభట్ల రామకృష్ణ కవి అవధాన కళా వికాసానికి పలువురిని ప్రోత్సహించారని, శతావధాని జి.ఎం.రామశర్మ ప్రపంచ తెలుగు మహాసభలలో సిద్దిపేట కీర్తి ప్రతిష్టలు చాటి చెప్పారన్నా



రు.మంచినీళ్ళ సరస్వతి, బాల సరస్వతి, తదితరులు ప్రసంగించారు. అనంతరం అవధాని బండకాడి అంజయ్య గౌడ్, అతిథులను ట్రస్ట్ సభ్యులు హరినాథశర్మ గట్టు విఠల్, నర్సింహా రెడ్డి, మర్యాల రవీందర్, తిరుపతి రెడ్డి, బ్మాకు చంద్రశేఖర్ సత్కరించారు.అనంతరం లక్ష్మీ నరసింహ శతకం, ధీనిధీ శతక పుస్తకావిష్కరణ చేశారు. పృచ్ఛకులుగా వర్కోలు లక్ష్మయ్య, ఉస్మాన్, గొల్లపల్లి రఘురామశర్మ, మిట్టపల్లి పరశురాములు, పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రజలు సంతోషంగా ఉండాలి

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి, మున్సిపల్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో మహంకాళి అమ్మవారి ఆలయంలో మహా పూజ, చండీ హోమం, పూర్ణాతి సముఖ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతి చిన్న రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో నుంచి భక్తులు భారీ సంఖ్యలో చండీ హోమంకు హాజరైనట్టు తెలిపారు. ప్రత్యేక ఆషాడ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. గ్రామ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉం డాలని ఉద్దేశంతోనే కార్యక్రమాలు



నిర్వహి ాస్తున్నా మన్నా రు. ఆషాడ మాస ఉత్సవాలు, బోనా ల ఉత్సవాలు ని ర్వహి ాసు ్తమన్నారు. అందు కు కావలసిన ఏర్పాట్లు కూడా చూసు ్తన్నమని తెలిపారు. నెల రోజులపాటు బోనాల ఉత్సవాలు జరుగ ుతాయని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి, దుర్గ ప్రసాద్, ఉప్పల మెట్టయ్య, మహంకాళి ఆలయ సభ్యులు శ్రీధర్ రావు, నర్సింగరావు, మొనగారి రాజు, నేతి చిన్న సంతోష్, శేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా మూడవ మహాసభ
- రాష్ట్ర కార్యదర్శి అడివయ్య



నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్

ప్రభుత్వ పథకాలలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని, వికలాంగుల ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య అన్నారు. శనివారం సిద్దిపేటలో జరిగిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా మూడవ మహాసభకు హాజరై అడివయ్య మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు ఉన్నాయని ఆర్థిక నిర్వహణ సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ విఫలం చెందుతుందని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టు వెల్లడించిందని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు లోపం ఉందని సుప్రీంకోర్టు చెప్పిన కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, జిల్లా అధ్యక్షులు భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ ఎన్‌పీఆర్‌డీ నాయకులు సాజీద్, వెంకటేశ్వర్లు, ఇస్తారి,ఎల్లం, కైలాసం, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్‌కు ఘనంగా వీడ్కోలు

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డలో తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ మంగళపల్లి శ్రీనివాస్ బదిలీపై బెల్లంపల్లికి వెళ్తున్న సందర్భంగా శనివారం శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు ఏండ్ల నుంచి కళాశాలలో విధులు నిర్వహిస్తున్నానని, ఇక్కడి నుంచి వెళ్లిపోవడం చాలా బాధగా ఉందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలన్నారు. ఈ రెండు ఏండ్లలో ఎవరినైనా బాధపెట్టి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి

- ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి దర్మేంద్ర

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర డిమాండ్ చేశారు. శనివారం హుస్నాబాద్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కల్లూరి ధర్మేంద్ర మాట్లాడుతూ యువజన సమాఖ్య నిర్మాణం కోసం గ్రామాల్లో యువతను చైతన్య పరుస్తున్నామని అన్నారు. ఈ పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఉద్యమాలను నిర్మించాలని ఏఐవైఎఫ్ నాయకులకు సూచించారు .ఈ ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తక్షణమే మేగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్, ముంజ గోపి, బిచ్చాల శ్రీనివాస్, కందుకూరి అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.